నీరు-మీరుపై అవగాహనా సదస్సు

వివరిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్నంలో కృతివెంటి పేర్రాజు పంతులు డిగ్రీ కళాశాల్లో బుధవారం నీరు మీరు కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ మానవులకు, జంతువులకు రక్షణకు మంచినీటి అవసరాలను వివరించారు. ప్రతి ఒక్కరూ మంచినీటిని పొదుపుగా వినియోగించాలని స్వచ్ఛమైన నీటిని ముందు తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని అన్నారు. అదేవిధంగా తాగునీటి వినియోగం నీటి ప్రాముఖ్యత వంటి విషయాలను విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ ఎన్ శ్రీనివాస్, రఘురాం, శ్రీనివాసరెడ్డి, కే శ్రీను తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విద్యార్థులు హాజరయ్యారు.

తప్పుడు డేటాతో తల్లికి వంచన

పలువురు తల్లికి వందనానికి దూరం

ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన 'తల్లికి వందనం' జాబితాలో తప్పుడు డేటా కారణంగా పలువురు పథకానికి దూరమయ్యారు. భూమి లేకున్నా ఉన్నట్టు.. ఒక్కరికే రెండు మూడు విద్యుత్ కనెక్షన్లు ఉన్నట్టు... అధిక యూనిట్లు వాడినట్టు, ఫోర్ వీలర్ ఉన్నట్టు జాబితాలో రావడంతో వారు పథకానికి అనర్హులయ్యారు. వీటిని సరిదిద్దుకోవడం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా ఒకటి నుంచి ఇంటర్ వరకూ చదివే విద్యార్థులు సుమారు 7.56 లక్షల మంది ఉన్నారు. వీరిలో 5,22,648 మందిని అర్హులుగా గుర్తించారు. 2,34,268 మందిని వివిధ కారణాలతో పథకానికి దూరం చేశారు. తూర్పు గోదావరి జిల్లాలో 1,88,226 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో 1,23,779 మందిని అర్హులుగా గుర్తించారు. వారికి రూ.240 కోట్లు జమ చేసినట్టు అధికారులు చెబుతున్నారు. వారి లెక్కల ప్రకారం జిల్లాలో 64,447 మందికి తల్లికి వందనం అందలేదు. మొత్తంగా 2.80 మంది విద్యార్థులున్నారు. కాకినాడ జిల్లాలో ఒకటి నుంచి 10వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులు 2.80 లక్షల మంది ఉన్నారు. ఇంటర్ విద్యార్థులు 48,690 వరకూ ఉన్నారు. మొత్తంగా 3,28,690 మంది వరకూ విద్యార్థులున్నారు. కాని 2.28 లక్షల మందికి మాత్రమే తల్లికి వందనం డబ్బులు జమయ్యాయి. 1,00,690 మందికి పథకాన్ని దూరం చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఒకటి నుంచి ఇంటర్‌వరకూ చదివే విద్యార్థులు 2.40 లక్షల మంది వరకూ ఉన్నారు. వీరిలో 1,70,869 మందిని అర్హులుగా గుర్తించారు. వీరికి సంబంధించి 1,12,419 మంది తల్లుల ఖాతాలో రూ.250 కోట్లు జమ చేశారు. మిగిలిన 69,131 మందికి ఈ పథకాన్ని వర్తింపజేయలేదు. అర్హుల జాబితాలో పేర్లు ఉన్న కొంత మందికి కూడా ఇంకా నగదు జమకాలేదు. వారుసైతం బ్యాంకుల చుట్టూ, పోస్టాఫీసుల చుట్టూ ఇంకా తిరుగుతూనే ఉన్నారు.

gsws-nbm.ap.gov.in/NBM/#!/ApplicationStatusCheckP

Basic Details

DISTRICT	MANDAL	SECRETARIAT CODE	SECRETARIAT NAME	CLUSTER CODE	BENEFICIARY NAME	MOBILE NUMBER
EAST GODAVARI	TALLAPUDI	10590071	POCHAVARAM	10590071001	Dake Syamala	XXXXXX9399

సెంటు భూమి కూడా లేని దాకే శ్యామల అనే మహిళకు 10 ఎకరాలు ఉన్నట్టు చూపుతున్న వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ స్టేటస్

APPLICATION NUMBER	APPLICATION DATE	APPLICATION STATUS	REMARKS
1202601760-Dake Sudeep Vincent	12-JUN-2025	Ineligible	Dry land more than and equal to 10 Acres
1202452370-Dake Roshini	12-JUN-2025	Ineligible	Dry land more than and equal to 10 Acres

భూమి ఎక్కడ ఉందో చూపించండి...

మాకు ఇద్దరు పిల్లలు. తల్లికి వందనం అందుకునేందుకు ఇద్దరికీ అర్హత ఉంది. మాకు ఎలాంటి భూమి లేదు. కాని జాబితాలో నా పేరున మూడు కుంచాల రెండు సెంట్లు భూమి ఉందని, తన భార్యపై వేములవాడలో మూడు ఎకరాలకు పైగా భూమి ఉంది చూపారు. దీంతో మాకు తల్లికి వందనం నగదు జమకాలేదు. కరెంటు బిల్లు కూడా ఎప్పుడూ 300 యూనిట్లు వచ్చిన దాఖలాలు లేవు. భూమి ఎక్కడ ఉందో చూపిస్తే అదైనా సాగుచేసుకుంటాం.

- కట్టా రామకృష్ణ, వలసపాలెం, కరప మండలం

10 ఎకరాలు చూపిస్తే సాగుచేసుకుంటాం...

మాది తాళ్లపూడి మండలం పోచవరం. నాకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇటీవల విడుదల చేసిన తల్లికి వందనంలో నా పిల్లలను అనర్హులుగా చూపించారు. దీనికి కారణం ఏంటని ఆరా తీస్తే నా పేరున 10 ఎకరాలకు పైగా పొలం ఉందని చెప్పారు. కనీసం ఆ పొలం ఎక్కడ ఉందో చూపిస్తే బుద్ధిగా వెళ్లి సాగుచేసుకుంటాను.

- దాకే శ్యామల, పోచవరం, తాళ్లపూడి మండలం

తప్పుడు సాకులతో ఎగ్గొడుతున్నారు...

మాది రంపయర్రంపాలెం. నా కుమార్తె సోనీ రంపయర్రంపాలెం పాఠశాలలో 6వ తరగతి చదువుతోంది. కరెంట్ బిల్లు 300 యూనిట్లు దాటిందని చెప్పి తల్లికి వందనం వేయలేదు. మేము అద్దె ఇంట్లో ఉంటున్నాము. గత ప్రభుత్వంలో బాగానే అమ్మ ఒడి వచ్చింది. కష్టపడి పనిచేసుకుంటేనే రోజు గడిచే బతుకులు మావి. లేనిపోని కారణాలతో తల్లికి వందనం ఎగ్గొడుతున్నారు.

- చాకలి రాము, రంపయర్రంపాలెం, గోకవరం మండలం

150 యూనిట్లు కూడా ఎప్పుడూ రాలేదు...

నాకు ఇద్దరు కుమారులు. వీరిద్దరికీ తల్లికి వందనం నిధులు వదలేదు. కారణం ఏంటని ఆరా తీస్తే విద్యుత్ వాడకం 300 యూనిట్లు దాటింది, అందుకే వదలలేదని చెబుతున్నారు. మాకు ఏనాడూ 150 యూనిట్లు మించి కరెంటు బిల్లు రాలేదు. విద్యుత్ కార్యాలయానికి వెళ్లి అడిగితే ఏడాది రిపోర్టు తీసి ఇచ్చారు. ఇందులో కూడా ఎక్కడా 150 యూనిట్లు కూడా దాటలేదు. ఇలాంటి కారణాలతో పథకాన్ని ఆపడం సరికాదు.

- దర్శిపూడి సూర్యలక్ష్మి, రంపయర్రంపాలెం, గోకవరం మండలం

కేశవరం పాఠశాల వద్ద శ్రీవాణి చేస్తున్న దీక్షకు మద్దతు తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ నిర్మించాలి

ప్రహరీ నిర్మాణం కోసం 62 రోజులుగా సాగుతున్న దీక్షకు ఎస్ఎఫ్ఐ మద్దతు

ప్రజాశక్తి - మండపేట

మండపేట మండలం కేశవరం గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రహరీ నిర్మించాలని 62 రోజులుగా శాంతి యుతంగా దీక్ష చేస్తున్న వి.శ్రీవాణి కి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ మద్దతు తెలిపారు. బుధవారం కేశవరం పాఠశాల వద్ద శ్రీవాణి చేస్తున్న దీక్ష శిబిరంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.రాజా, కె.జ్యోతి పాల్గొని మాట్లాడుతూ పాఠశాల గ్రౌండ్ ఆవరణలో అనేక ఇల్లు అక్రమంగా నిర్మించారన్నారు. ఆ స్థలంలో అక్రమంగా కట్టిన కట్టడాలను వెంటనే తొలగించి ప్రహరీ నిర్మించాలన్నారు. అలాగే నిర్మాణంలో ఉన్న తరగతి గదులు నిర్మించాలని, స్కూల్ ఆవరణలో ఉన్న మద్యం బెల్ట్ షాపులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ సమస్య ఉందని చెప్పి స్కూల్ అభివృద్ధి పేరుతో విద్యార్థులకు తల్లికి వందనం లో రూ.2 వేలు కట్ చేసి అభివృద్ధి చేస్తామన్నారే తప్ప అధికారంలోకి వచ్చి సంవత్సరం అయిన పాఠశాలల్లో సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. పాఠశాల వద్ద 62 రోజులుగా దీక్ష చేస్తున్న అధికారులు, కూటమి నాయకులు మొద్దు నిద్ర పోతున్నారని విమర్శించారు. ప్రహరీ సమస్య పరిష్కరించకపోతే ఈ ఉద్యమాన్ని తీవ్రత చేస్తామని హెచ్చరించారు. అధికారులు వెంటనే స్పందించి స్కూలికి ప్రహరీ నిర్మించి దీక్ష విరమింప చేయాలన్నారు. స్కూల్లో నిర్మాణంలో ఉన్న తరగతిగదులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వై.భాస్కర్, జోసెఫ్, కనక, లహరి, సౌమ్య, కార్తిక్, హేమంత్, నాగ చైతన్య, మౌళి తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - మండపేట

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ టెస్టుకు నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. మండపేట ఎస్-ఎస్‌వివి.మున్సిపల్ హైస్కూల్ చెందిన విద్యార్థులు పి.సృజన్ కుమార్, కె.దివ్యధనలక్ష్మి, జి.సోమవినయ్ తాతాజీ, జె.లక్ష్మీ ప్రసన్నసాయిజ్యోతి ఎంపిక పట్ల మండపేట ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, మున్సిపల్ ఛైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, ఎంఇఒలు ఎం.రామచంద్రరావు, సిహెచ్ వి సోమిరెడ్డి విద్యార్థులను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటేశ్వరరావు, కె.గోపాలకృష్ణారెడ్డి, ఎం.శ్రీనివాస్, పి.రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను సత్కరించిన ఎంఎల్ఎ వేగుళ్ల

పన్నుల వసూలుకు సహకరించాలి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలోని వివిధ శాఖలు వాణిజ్య పన్నులు వసూలుకు సహకరించా లని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అన్నారు. బుధవారం స్థాని కలెక్టరేట్ నందు వాణిజ్య పన్నులు జిఎస్‌టి వసూలు పై వివిధ శాఖల అధికారుల సమన్వయ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్లు ట్రేడ్ లైసెన్సులు జారీ లోనూ ఇంజనీరింగ్ విభాగాలు తమ తమ కార్యకలాపాలు నిర్వహ ణలో మెటీరియల్ కాంపోనెంట్‌పై పన్ను వసూలుకు తమ వద్ద నున్న ఏజెన్సీలు వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో పొందుపరిచి వాణిజ్య పన్నుల శాఖకు సమర్పించాలని ఆదేశించారు. కొన్ని ఏజెన్సీలకు పన్నుల చెల్లింపులో దీర్ఘ కాలం పాటు జాప్యాలు జరిగి ఆన్లైన్లో పన్నులు తీసుకోవడం జరిగిన ప్పటికీ ఆ యొక్క సొమ్ములు వాణిజ్య పనులు శాఖకు జమ అవ్వడం లేదని కావున మున్సిపల్ ఇతర శాఖలో అధికారులు తమ వద్ద నున్న ఏజెన్సీలు ట్రేడ్ లైసెన్సులు వివరాలు తప్పనిసరిగా వాణిజ్య పనుల శాఖకు అందిం చిన యెడల వారు వాటిని రీకన్సలేషన్ చేసుకుని సక్రమంగా పన్నులు వసూలుకు చర్యలు చేపడతామని తెలియజేశారన్నారు ఆ విధంగా ప్రతి ఒక్కరు తమవద్దనున్న డేటాను తప్పనిసరిగా అందించా లన్నారు. కార్మిక శాఖ రిజిస్ట్రేషన్ వివరాలు నీటి వినియోగాల సంఘాలు రిజిస్ట్రేషన్ వివరాలు నరేగా మెటీరియల్ సిమెంటు జిఎస్టి కొరకు వివరాలు సమర్పించాలన్నారు పాఠశాలలు కళాశాలలు వృత్తి పన్ను ప్రైవేట్ ఉద్యోగులు వత్తి పన్ను చెల్లింపు అంశాలకు సంబంధించి రవాణా శాఖ వాహనాలు రిజిస్ట్రేషన్ సంబంధించి మత్స్యశాఖ నూతన పరిశ్రమలు స్థాపన పైన ఎల్‌డిఎం పన్ను చెల్లింపుదారుల బ్యాంకు ఖాతాలు తప్పనిసరిగా అందించాలని సూచించారు. పన్ను చెల్లింపుదారులు,విభాగాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం చేయాల్సిన ఆవశ్యకత గురించి స్పష్టం చేశారు తద్వారా జిఎస్‌టి సమ్మతి పర్యవేక్షణను మెరుగు పరచాలన్నారు. పన్ను నిర్వహణ బకాయిలు సేకరణకు సహకరించా లన్నారు. జిఎస్‌టి, వృత్తి పన్ను చట్టాల కింద నమోదుకాని వ్యాపార సంస్థలలను గుర్తించాల న్నారు.జిల్లా అధికారులు నిమగ్నమై ఉన్న కాంట్రా క్టర్లను పరిశీలించిపన్ను చెల్లింపుదారుల నమోదు కోసం సహకరించాలన్నారు. రికవరీ కోసం ఆస్తులను గుర్తించడానికి రెవెన్యూ శాఖ,బ్యాంకులు డిఫాల్టర్ల ఖాతాలను నిలుపుదల చేసేందుకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ మరియు మున్సిపల్ శాఖ నుండి ట్రేడ్ లైసెన్స్‌ల మద్దతు అవసరమ న్నారు.గ్రానైట్, ఇసుక వంటి మైనింగ్ సుంకాలు జిఎస్‌టి ఎగవేతఆదాయ నష్టాన్ని నివారించాల న్నారు ఈ కార్యక్రమంలో ఆదాయపను శాఖ జాయింట్ కమిషనర్ జై నీరజ, డిప్యూటీ కమిషనర్ జి.నిర్మల జ్యోతి, అసిస్టెంట్ కమిషనర్లు జిల్లా అధికా రులు పాల్గొన్నారు.

టూరిజం అంశాలకు ప్రాధాన్యత

జిల్లాలో ప్రసాద్ స్కీం కింద సర్క్యూట్ టెంపుల్ టూరిజం ప్రతిపాదించాలని అదేవిధంగా బీచ్ టూరిజం, హెరిటేజ్ హోం స్టే, బోటింగ్ టూరిజం అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులకు సూచిం చారు బుధవారం జిల్లా పర్యాటక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్ష తన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసాద్ స్కీం కింద జిల్లాలోని ఐదు ప్రముఖ దేవాల యాల సర్క్యూట్ టూరిజం మాస్టర్ ప్లాన్ డిపిఆర్లు ఆగస్టు నాటికి సిద్ధం చేయాలని ఆదేశం చారు. రాబోయే 20 సంవత్సరాల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రచించాల న్నారు భద్రతాపరంగా కూడా పటిష్టమైన ప్రణాళికలను రచించాలన్నారు. ఆర్కిటెక్చర్ కిరణ్ టూరిజం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించగాకలెక్టర్ తిలకించి వివరాలు అడి గి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ పవన్ కుమార్ సంపత్, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ సత్యనారాయణ వివిధ దేవాలయాల కార్యనిర్వ హక అధికారులు పాల్గొ న్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

చిన్నారులకు విద్యపై ఆసక్తి కలిగించాలి

సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న సర్పంచ్ సతీష్ కుమారి

ప్రజాశక్తి - రామచంద్రపురం

చిన్నపిల్లలకు చిన్నతనం నుంచే విద్యపై ఆసక్తి కలిగించాలని, దీనికి తల్లిదండ్రులతో పాటు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని వెంకటాయపాలెం సర్పంచ్ ఎల్లమెల్లి సతీష్ కుమారి పిలుపునిచ్చారు. మండలంలోని వెంకటాయపాలెం గ్రామంలో రామచంద్రపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ ఆధ్వర్యంలో బుధవారం సామూహిక అక్షరా భ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో గ్రాడ్యుయేషన్ డే, అక్షరాభ్యాసం, అంగన్‌వాడీ పిలుస్తోంది అనే కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చిన ఇండక్షన్ స్టౌవ్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిఎంఎస్‌కె.తులసి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదం డ్రులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడీ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ఉప్పలగుప్తం: అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి విద్యాబుద్ధులు నేర్పించాలని పలువురు సూచించారు. భీమనపల్లి పంచాయతీ సింగరాయపాలెం నెం.122 అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు దేశంశెట్టి నాగరత్నకుమారి, గ్రామ పెద్దలు గుత్తుల నాగేశ్వరరావు, సుమన్ వర్మ,శీలం భాస్కరరావు సత్యనారాయణ, దొమ్మేటి ప్రసాద్, అంగన్ వాడీ సూపర్ వైజర్ శీలం కుమారి, హెచ్ఎం గాలిదేవర యెహొష్వారావు, అంగన్‌వాడీటీచర్లు డి.సుశీల, డి.నాగ కుమారి, ఎ.లక్ష్మీ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

భీమనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

వసతి, విద్యా దీవెన బకాయిలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ప్రయివేటు కళాశాల విద్యార్థులకు బకాయి పడ్డ వసతి దీవెన, విద్యా దీవెన ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించి ఆదుకోవాలని జిల్లా ప్రయివేట్ కళాశాలల యాజమాన్యాం బుధవారం కలెక్టర్ పి.మహేష్ కుమార్, జెసి నిషాంతిలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 23-24 సంవత్సరానికి సంబంధించి 3 టర్మలు, విద్యా శాఖ మంత్రి లోకేశ్ ఇచ్చిన మాట ప్రకారం 24-25 విద్యా సంవత్సరానికి సంబందించి 3 టర్మలు ఫీజులను ఇంతవరకు కళాశాలలకు జమ చేయలేదన్నారు. విద్యా సంస్థలు మనుగడ ప్రశ్నఅర్ధకంగా మారిందని వారు వాపోయారు. కళాశాలల గుర్తింపు రెన్యువల్ విదానాన్ని 5 సంవత్సరాలకు ఒకసారి పెట్టాలని, సీట్లు భర్తీ విషయంలో మేనేజ్ మెంట్ కోటాను తొలగించి కన్వీనర్ కోటాలో భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ కళాశాల అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కరాటం విఆర్ ఎన్.నరసింహరావు, ఉపాధ్యక్షులు ఆకుల బాపన్న నాయడు, మద్దింశెట్టి రాంబాబు, కరాటం ప్రవీణ్, నల్లా తమ్మేశ్వ రరావు, జి. బ్రాహ్మనందం, వి.సాయి ప్రసాద్, సత్య ప్రసాద్,డి. బాబి,కే సత్తిబాబు, నలినీ కుమార్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కు వినతిపత్రం అందజేస్తున్న ప్రయివేటు కళాశాలల యజమానులు

కార్టూ'నిజం'



ఆ తల్లికి 21 మంది పిల్లలంట!!!

వైసిసి రాష్ట్ర అధికార ప్రతినిధిగా కిషోర్

ప్రజాశక్తి - రాజోలు

వైసిపి ప్ర చార విభాగం రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి గారాజోలు మండలానికి చెందిన తెన్నేటి కిషోర్ నియమితులయ్యారు. పార్టీ అధినేత వైఎస్.జగన్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం ప్రకటించింది. 2009 నుంచి తెన్నేటి కిషోర్ వైసిపిలో పనిచేశారు. జగన్ ఓదార్పు యాత్ర సమయం నుంచి ఆ కుటుంబానికి తెన్నేటి విధేయుడుగా ఉన్నారు.రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల కిషోర్ అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రాజోలు వైసిపి ఇన్‌ఛార్జ్ గొల్లపల్లి సూర్యరావు, వైసిపి సీనియర్ నాయకులు కెఎస్ఎన్.రాజు, కంచర్ల శేఖర్,పాటి శివకుమార్ తెన్నేటి కిషోర్ ను అభినందించారు.

వైఎస్.జగన్‌తో తెన్నేటికిషోర్

మృతుల కుటుంబాలకు ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి - మండపేట

పట్టణంలో ఇటీవల మరణించిన పలువురు కుటుంబ సభ్యులను బుధవారం ఎంఎల్ వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల మరణించిన మండపేట పట్టణ 13వ వార్డు గొట్టుపల్లి లత, పాలచర్ల కిట్టయ్య, 14వ వార్డు దొడ్డిపట్ల సత్యనారాయణ కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ పరామర్శలలో ఎమ్మెల్యే వెంట మేడింటి సూర్యప్రకాష్, ఇరవాడ లక్ష్మి ప్రసాద్, తమ్మా శివశ్రీ, పలివెల వెంకన్న తదితరులు, పాల్గొన్నారు

పనులు పర్యవేక్షిస్తున్న శ్రీనివాస్ చౌదరి

పూడికతీత పనుల పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

మురికినీటి డ్రెయిన్ పూడిక తీత పనులను బుధవారం చింతలూరు సాగునీటి సంఘం అధ్యక్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి పర్యవేక్షించారు. ఆలమూరు, జొన్నాడలకు చెందిన పంట భూముల్లో వర్షాలకు ముంపు గురై రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఇటీవల ఆయన దృష్టికి రైతులు తీసుకొచ్చారు. దీంతో ఆయన స్థానిక ఎంపిడిఒ ఎ.రాజుకు ఈ డ్రెయిన్ పరిస్థితిని వివరించారు.ఈ డ్రెంయిన్ పూడిక తీతకు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ ఆదేశాలు ఇచ్చారు. సుదీర్ఘ కాలంగా ఈ డ్రెయిన్ తవ్వకాలు చేపట్టకపోవడంతో డ్రెయిన్ మూసుకుపోయి మురుగునీరు దిగుకు వెళ్లడం లేదని దీంతో డ్రెయిన్ తవ్వకాలు ప్రారంభించినట్లు శ్రీనివాస్ చౌదరి తెలిపారు.

ప్రజలకు వైసిపి శ్రేణులు అండగా నిలవాలి

ప్రజాశక్తి - పి.గన్నవరం

కూటమి ప్రభుత్వం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు వైసిపి నాయకులు, కార్యకర్తలు అండగా నిలిచి భరోసా కల్పించాలని నియోజకవర్గ కన్వీనర్ గన్నవరపు శ్రీనివాస్ అన్నారు. పి.గన్నవరంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాల యాన్ని బుధవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల శాఖ అధ్యక్షులు యన్నాబత్తుల ఆనంద్ పర్యవేక్షణలో జరిగిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. వైసిపి అభివృద్ధికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో జగ్గిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలను కోరారు. పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు .పార్లమెంటు పరిశీలకురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అశాంతి అలజడి సృష్టిస్తూ అరాచకంగా మారిందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పి.గన్నవరం మండల వైసిపి అధ్యక్షులు యన్నాబత్తుల ఆనంద్ పుట్టినరోజు సందర్భంగా పార్టీ శ్రేణులు కేకు కట్ చేసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌సిలు తోట త్రిమూర్తులు, బొమ్మి ఇజ్రాయిల్, రామచంద్రపురం నియోజవర్గ కన్వీనర్ పిల్లి సూర్యప్రకాష్, కుడిపూడి సూర్యనారాయణ, సీనియర్ నాయకులు పికె.రావు, జడ్‌పిటిసి సభ్యులు గోడపాటి రమాదేవి, కశిరెడ్డి అంజిబాబు, బూడిద వరలక్ష్మి, అంబాజీపేట మండల అధ్యక్షులు విత్తనాల చంద్రశేఖర్, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసిపి నియోజకవర్గ కన్వీనర్ గన్నవరపు శ్రీనివాస్

బాల బాలాజీ నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి- మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానం శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు సికింద్రాబాద్‌కు చెందిన పసుపులేటి వెంకట శశిధర్, వెంకట సత్యలక్ష్మి దంపతులు బుధవారం స్వామి వారిని దర్శించుకున్నారు. వెంకట శశిధర్ పుట్టినరోజు పురస్కరించుకొని ప్రతీ ఏటా మే 1న 150 మంది యాత్రికులకు అన్నప్రసాదం నిమిత్తము రూ .1,01,116 విరాళంగా సమర్పించారని ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. దాతలకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి, శ్రీ స్వామి వారి చిత్రపటమును అందజేశారు.

స్వామి వారి చిత్రపటం అందిస్తున్న సహాయ కమిషనర్

ఊపందుకున్న వ్యవసాయ పనులు

- ఏపుగా పెరుగుతున్న ఆకుమడులు
- రామచంద్రపురం మండలంలో 18 వేల ఎకరాలు, కె.గంగవరం మండలంలో 15,760 ఎకరాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించి చెదురు మదురుగా వర్షాలు కురవడంతో తొలకరి పంట పనులు వేగం పుంజుకున్నాయి. దీంతో రైతులంతా పొలాల్లో నిమగ్నమయ్యారు. ఒకవైపు మొదటి దుక్కు దున్నుకుంటున్న రైతులు మరోవైపు తొలకరి పంటకు ఆకుమడులు సిద్ధం చేస్తున్నారు. రామచంద్రపురం మండలంలో మొత్తం 18 వేలు ఎకరాల్లో వరి పంట పండుతుంది. దీంతో పాటుగా కె.గంగవరం మండలంలో 15,760 ఎకరాలు వరి పంట పండిస్తున్నారు మొత్తం మండలంలో 33 వేల ఎకరాలు వరి పంట పండుతూ సశ్య శ్యామలంగా ఉంది. దాల్వాలో ఆశించిన పంటలు పండినప్పటికీ చివర్లో అకాల వర్షాలు కురవడంతో ధాన్యం తడిసిపోయి రైతన్నలు ఇబ్బందులకు గురయ్యారు. అయినప్పటికీ వ్యవసాయని నమ్ముకున్న రైతులు రెట్టించిన ఉత్సాహంతో తొలకరికి సిద్ధమయ్యారు. ఇప్పటికే పంట బోదెలను రైతులు సిద్ధం

దమ్ము చేస్తున్న రైతు

చేసుకున్నారు. ఇక వర్షాకాలంకి వర్షాలు తట్టుకునే రకాలైన పంటలను వేసేందుకు రైతులు ఆకుమడులు వేశారు అధిక శాతం రైతులు స్వర్ణ రకాన్ని ఎంచుకుంటున్నారు. దీంతో పాటుగా ఎంటియు 1318 రకాన్ని కొందరు రైతులు ఆకు మడులు వేశారు. ప్రతి ఏడాది పశ్చిమ బెంగాల్ నుంచి వచ్చే వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున ఎక్కడ వ్యవసాయ పనులు నిమిత్తం వచ్చి వరి నాట్లు వేస్తున్నారు. వర్షాలు మరింతగా కురిసి వాతావరణం అనుకూలిస్తే జూలై మొదటి వారంలో తొలకరి వరి నాట్లు వేసే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు తెలియజేస్తున్నారు. అయితే రైతులకు అవసరమైన విత్తనాలు వ్యవసాయ శాఖ అధికారులు వద్ద రైతు సేవా కేంద్రాల్లోనూ, ప్రైవేటు వర్తకులు వద్ద లభ్యమవుతుండడంతో ఈ ఏడాది విత్తనాల కొరత లేకపోవచ్చు అని అధికారులు అంచనా వేస్తున్నారు. చాలావరకు తొలకరిలో సాంప్రదాయ వరి నాట్లకు రైతులు ప్రాధాన్యత ఇస్తారు. మరికొందరు వెదజల్లే పద్ధతిని అవలంబిస్తారని వ్యవసాయ అధికారి తెలియజేస్తున్నారు.

ఆకుమడులకు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయి

తొలకరికి ఆకుమడులు వేసే రైతులకు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయి. అధిక శాతం రైతులు స్వర్ణ రకాన్ని ఉపయోగిస్తారని ఇది అధిక వర్షాలకు కొంతవరకు తట్టుకుంటుందని ఆయన వివరించారు. దీంతోపాటుగా ఎంటియు 1310 రకం 140 రోజుల్లో కోతకు వస్తుంది. ఇది అగ్గి తెగులును, మెడ విరుపు తెగులును తట్టుకుంటుంది. అదేవిధంగా ఎంటియు 1212 రకం వరి విత్తనం 140 రోజుల్లో కోతకు వస్తుంది. ఇది కాండం కుళ్ళ తెగులును తట్టుకుంటుంది. అదేవిధంగా ఎంటియు 1280 రకం విత్తనాలు 135 రోజుల్లో కోతకు వస్తాయని ఇది ఆకు మడత, కాండం తొలుచు పురుగులను తట్టుకుంటుంది. ఎంటియు 1232 అనే రకం 140 రోజుల్లో కోతకు వస్తుంది. ఇది ముంపును తట్టుకొని నిలబడుతుంది. ప్రస్తుతం 30 కేజీలు విత్తనాలు ధర రూ.1200 విక్ర ఇస్తున్నారని రైతులంతా సకాలంలో విత్తనాలు వేసుకోవాలి.

-మణిదీప్,రామచంద్రపురం మండల వ్యవసాయ అధికారి

నేరాలు ఘోరాలు

ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆర్‌టిసి బస్సు

ప్రజాశక్తి - చాగల్లు

ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఆర్‌టిసి బస్సు ఢీకొన్న సంఘటన చాగల్లు మండలం ఎస్.ముప్పవరంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...నిడదవోలు డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు పోలవరం నుంచి నిడదవోలు వైపు వెళ తుండగా రోడ్డుపై ఆగి ఉన్న ఇసుక ట్రాక్టర్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో బస్సులో ఇద్దరు ప్రయాణికులు స్వల్ప గాయాలపాలయ్యారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - కొవ్వూరు

పట్టణానికి చెందిన అంబటి కోటినాగు అనే వ్యక్తి ఈనెల 11వ తేదీ నుంచి కనిపించడం లేదని అందిన ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ పి.విశ్వం తెలిపారు. 11వ తేదీ ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి మళ్లీ తిరిగి రాలేదని ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు పలుచోట్ల వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సిఐ తెలిపారు. అతని ఆచూకీ తెలిసిన వారు 9440796622 నెంబర్‌కు కాల్ చేయాలని ఆయన సూచించారు.

కౌలు రైతుకుల గుర్తింపు కార్డులు త్వరగా ఇవ్వాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

అర్హులైన కౌలు రైతులను గుర్తించి వారికి వేగవంతంగా కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో విఆర్ఒలతో నిర్వహించిన మండల స్థాయి సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. వ్యవసాయ పనులు త్వరలో ప్రారంభం కానున్నందున వెంటనే ఈ కౌలు రైతుల గుర్తింపు, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో నీటి తీరువా బకాయిలు పూర్తిగా వసూలు చేయాలన్నారు. ప్రజా ఫిర్యాదుల వేదికలో ప్రజల నుంచి అధికారులకు అందజేసిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దారు కాంతారావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర పాల్గొన్నారు.

శ్మశాన స్థలం అప్పగింత

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలం కోరంగి పంచాయతీ పరిధిలోని పలు ప్రభుత్వ ఆస్తులను పంచాయతీకి బుధవారం రెవెన్యూ అధికారులు అప్పగించారు. తహశీల్దార్ పి.త్రినాథరావు ఆదేశాల మేరకు దిండి గ్రామం, సూరేడు దంప, ఎన్‌హెచ్ 216 చెంతన ఉన్న సీతారాంపురం శ్మశాన వాటిక, రామదాసు కాలువలను పంచాయతీకి అప్పగించినట్లు కార్యదర్శి విజెవి.రమణ తెలిపారు. ఈ సర్వేలో సర్వేయర్లు కీర్తి, మణికంఠ, హర్షవర్ధిని ఆయా ప్రభుత్వ ఆస్తులకు హద్దులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, అత్తిలి బాబూరావు, టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

కోరంగి అభయారణ్యాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్లు

ప్రజాశక్తి-తాళ్లరేవు

కోరంగి అభయారణ్యాన్ని శిక్షణ పొందుతున్న ఆంధ్ర క్యాడర్‌కు చెందిన ట్రైనీ కలెక్టర్లు బుధవారం సందర్శించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వరప్రసాద్, ఎఫ్‌బిఒ మహేష్ అభయారణ్య విశేషాలను ట్రైనీ కలెక్టర్లకు తెలియజేశారు. ఆంధ్రదర్శిని కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాలను ఏడుగురు ట్రైనీ కలెక్టర్లు సందర్శించినట్లు రేంజర్ వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, సిబ్బంది సిద్ధార్థ, వీరభద్ర రావు, గోపీ నాగేంద్ర కుమార్, సంధ్యా రాణి, ధనలక్ష్మి, ధనుంజయ రావు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో ఢిల్లీ బృందం పర్యటన

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

జగనన్న కాలనీలో ఎన్‌ఆర్‌జిఎస్‌లో నిర్మించిన రోడ్లను ఢిల్లీ బృందం బుధవారం పరిశీలించింది. కొమరగిరి పొన్నాడలో గత ప్రభుత్వంలో ఇచ్చిన జగనన్న కాలనీ స్థలాల్లో రోడ్లు నిర్మాణం ఏ విధంగా చేపట్టారనే దానిపై ఢిల్లీ నుంచి వచ్చినప ఎన్ఎల్ఎం ప్రత్యేక బందం పరిశీలించింది. రుచి స్నేహ, బాల మురళి, జాయింట్ కమిషనర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

సిహెచ్‌సి వైద్యాధికారిగా సునీత

ప్రజాశక్తి -తాళ్లరేవు

కమ్యూనిటి హెల్త్ సెంటర్ వైద్యాధికారిగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ వి.సునీత నియమితులయ్యారు. ఆసుపత్రిలో ఇప్పటికే వైద్యసేవలు అందిస్తున్న సునీతను నియమిస్తూ డిస్ట్రిక్ట్ కన్వీనర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ (డిసిహెచ్) నుంచి బుధవారం ఉత్తర్వులు వచ్చినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఇటీవల ఆసుపత్రిలో శిశు మరణం నేపథ్యంలో ఇప్పటివరకూ పనిచేసిన వైద్యాధికారి స్నేహలత సస్పెండ్ అవడంతో ఈ నియామకం చేపట్టారు.

20న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట ఆర్ అండ్ బి రోడ్ విస్తరణ పనుల నేపథ్యంలో బ్రౌన్‌పేట నుంచి కోదండరాంపురం వరకూ విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు మార్చే ప్రక్రియ చేపట్టనున్నారు. 20వ తేదీ శుక్రవారం ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇఇ ఎపిఇపిడిసిఎల్ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పువారి సత్రం నుంచి వచ్చే 11 ఫీడర్ల పరిధిలోని టిడ్ కో అపార్ట్‌మెంట్స్, పిఠాపురం రోడ్, 11 కెవి జల్లూరు వ్యవసాయ ఫీడర్ పరిధిలోని వ్యవసాయ పొలాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. బలుసులపేట ఫీడర్ పరిధిలోని భాస్కర కాలనీ, సాయినగర్, సదాశివనగర్, మెహర్‌నగర్, ఎంప్లాయిస్ కాలనీ, టి.నగర్, లారీ యూనియన్ ఆఫీస్, అమ్మణ్ణమ్మ అపార్ట్‌మెంట్స్, జగ్గమ్మగారిపేట, పెద్దాపురం రోడ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని చెప్పారు.

యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఈనెల 21వ తేదీ జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని కలెక్టర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు .బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి.కృష్ణ బాబు, ఆయుష్ డైరెక్టర్ దినేష్ కుమార్లు వివిధ జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈనెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లైన విశాఖకు జనాభా తరలింపు, జిల్లాలలో వేదిక నమోదు విద్యా ర్థుల నమోదు ఆన్లైన్ సర్టిఫికెట్లు జారీ మూడు రోజుల శిక్షణ కార్యక్రమాల నిర్వహణ అంశాల పురోగతిపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారుగా 5000 వేదికలను నమోదు చేసి 2800 మంది ట్రైనర్ల ద్వారా కామన్ యోగ ప్రోటోకాల్ 21న ఉదయం ఏడు గంటల నుండి ప్రారంభించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జెసి టి.నిశాంతి, డ్వామా పీడీ మధుసూదన్, డిఇఒ షేక్ సలీం బాషా, డిఎల్‌డిఒలు రాజేశ్వరరావు, విజయ్ కుమారి, ఆయుష్ వైద్యాధికారి కె.విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు యోగాపై అవగాహన

ప్రజాశక్తి - కొత్తపేట

స్వామి వివేకానంద యోగా ఆశ్రమం ఆధ్వర్యంలో భాస్కర్ చిన్నపిల్లల హాస్పిటల్ నందు గర్భిణులకు యోగా అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలు ఆసనాలను, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను యోగా గురువు ఆయుర్వేదం ఫిజియోథెరపీ వైద్యుడు జిమ్ యోగా శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో భాస్కర్ హాస్పిటల్ మెంటే ఉదయ భాస్కర్ రావు , ఎం.శ్రీధర్ నాయుడు, ప్రదీప్తి కరుణ పాల్గొన్నారు.

రాయితీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో వ్యవసాయ యాంత్రీకరణ కింద 521 వ్యవసాయ పనిముట్లను రూ.393 లక్షల రాయితీ తో పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. బుధ వారం స్థానిక కలెక్టరేట్ నందు రైతులకు కలెక్టర్ చేతుల మీదుగా2024- 25 వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పంపిణీ చేసిన పరికరాల పనితీ రును అడిగి తెలుసు కున్నారు హార్వెస్టర్స్ ద్వారా వరి కోత నిర్వ హణకు మాన్యు వల్గా వరి కోత నిర్వహణకు అయ్యే వ్యత్యాసా లను వరిగడ్డి సేకరణ అంశాలపై ఆరా తీశారు. యాం త్రికరణ ద్వారా ఖర్చు రూ.6 వేలు మాత్రమే అవుతుందని మాన్యు వల్గా అయితే 16,000 వరకు ఖర్చు అవుతుం దని జిల్లా కలెక్టర్ వారికి వివరించారు. పంట కా లువలో చెత్తాచెదారాలు వేయకుండా డస్ట్‌బిన్లు ఏర్పాటు చేయాలని ప్లాస్టిక్ వ్యర్థాలను కాలువలో వేయకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కలెక్టర్ వారిని కోరగా చెత్తాచె దారాలు విచ్చలవిడిగా వేయకుండా గ్రామపం చాయతీలు వారీగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చిన్న స న్నకారు రైతులకు వ్యక్తిగతంగా 50 శాతం రాయితీపై పనిముట్లు సరఫరా చేశామన్నారు. కర్షక పోర్టల్ ద్వారా లబ్ధిదారుల సాంకేతిక ప్రభుత్వ డేటా ను వినియోగించి పారద ర్శకంగా కార్యక్రమాలను చేపట్టడతామన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు సిబ్బంది రైతులు పాల్గొ న్నారు.

ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - మండపేట

మండపేట పురపాలక సంఘ పరిధిలో 2వ వార్డ్ నందు నిర్మాణ దశలో ఉన్న నూతన ఆసుపత్రి భవనం నిర్మాణ పనులను బుధవారం రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తి దశలో ఉన్న గైనకాలజిస్ట్ విభాగపు పనులు, నిర్మాణ దశలో ఆసుపత్రి భవన నిర్మాణ పనుల అంచనా లపై ఎపి ఎంఎస్ ఐడిసి అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండపేట మండల టిడిపి అధ్యక్షులు కర్రి తాతరావు, మేడింటి సూర్యప్రకాష్, పాలచర్ల శిరీష్, శెట్టి రవి, వాదా ప్రసాదరావు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

లీలాకృష్ణకు విశ్వబ్రాహ్మణ సంఘం అభినందన

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

రాష్ట్ర నీటి పౌరుదల శాఖ ఛైర్మన్‌గా ఎన్నికైన మండపేట జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వేగుళ్ళ లీలాకృష్ణకు మండపేట విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. బుధవారం కపిలేశ్వరపురం మండలం వల్లూరులోని లీలాకృష్ణను ఆయన స్వగృహంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కలసి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పౌరుదల శాఖ ఛైర్మన్ లీలా కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను సంఘానికి ఉపయోగపడేలా తమ వంతు కషి చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తణుకు జెసి ప్రసాద్, రాష్ట్ర నాయకులు వీరమల్లు శ్రీనివాస్, శ్రీ కామాక్షి ఆలయ ఛైర్మన్ త్రిపురారి మాణిక్యాలరావు, పట్నాల శ్రీనివాసు, మండపేట మండల అధ్యక్షులు విన్నకోట రాధాకృష్ణ ప్రసాద్, పొన్నాడ ప్రభాకర్ రావు, గోడి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పెదపట్నం లంకలో విద్యార్థులకు విద్యా మిత్ర కిట్లు అందిస్తున్న సర్పంచ్

232 మందికి విద్యా మిత్ర కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - మామిడికుదురు

పెదపట్నం లంక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బుధవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్రా కిట్లను సర్పంచ్ సుందరనేడి రాజేష్ కుమార్, ఎంపిటిసి సభ్యులు కొమ్ముల జంగమయ్య, ఎస్ఎంసి ఛైర్మన్ ముత్యాల బాబి చేతుల మీదుగా 232 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు ప్రభుత్వము విద్యార్థుల మౌలిక సదుపాయాల కోసం కృషి చేస్తుందన్నారు. విద్యా మిత్ర కిట్లను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సర్పంచ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడిశెట్టి శివరామ ప్రసాద్, హెచ్ ఎం కళ్యాణ చక్రవర్తి , మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్

ప్రజాశక్తి - కొత్తపేట

జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కొత్తపేట ను జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ (డిప్యూటీ కలెక్టర్) జి. మమ్మీ ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా యోగాంధ్ర గురించి పాఠశాలలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల కు సంబంధించి మన బడి మన భవిష్యత్ గురించి కెమిస్ట్రీ ల్యాబ్ కు సంబంధించి రూమ్ కంప్లీట్ అందని సంతృప్తం వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు అందరితో మీటింగ్ ఏర్పాటు చేసి విద్యార్థులకు అర్థమయ్యే విధముగా విద్యాబోధన చేసి అందరూ విద్యార్థులను తీర్చి దిద్దాలని సూచనలు ఇచ్చినారు.

వేగంతో దూసుకువెళ్తున్న మట్టి అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు

ట్రాక్టర్లలో మట్టి అక్రమ తరలింపు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మట్టి అక్రమ తరలిస్తున్న ట్రాక్టర్ల వేగం జోరుతో గ్రామాల్లో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కొత్తలంక గ్రామంలో గత రెండు రోజులుగా అనధికారిక అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా కొనసాగుతున్నాయి. తవ్వకాల మట్టిని సుమారు పది ట్రాక్టర్ల ద్వారా చుట్టుపక్కల గ్రామాలకు మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ఈ ట్రాక్టర్లను లైసెన్సు లేని కొంతమంది యువకులు అతివేగంగా నడుపుతూ స్థానికులను, వాహన దారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కాలం చెల్లిన ట్రాక్టర్లను యువకులు నడుపుతండటం పట్ల ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులు మట్టి అక్రమ తవ్వకాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, రవాణా శాఖ అధికారులు వాహనాల తనిఖీలు చేసి సక్రమంగా లేని, లైసెన్సు లేని వారిపై చర్యలు తీసుకుని,ఇటువంటి చర్యలకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐ విద్యాసాగర్

డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌పై అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

. మండలంలోని సంధిపూడి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తోట భవానీ అధ్యక్షతన బుధవారం రాత్రి డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ అనే కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్ మాట్లాడుతూ డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తూ వివాదాల జోలికి వెళ్లకుండా సన్మార్గంలో పయనించే దిశగా కషి చేయాలన్నారు. అసాంఘిక శక్తులతో తిరిగి పోలీసు కేసుల్లో ఇరుక్కోకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు ఎస్ఐ ఎం.అశోక్, ఎంపిటిసి సభ్యుడు తోలేటి సంతోషి అంజిబాబు, దొడ్డా సుబ్బారావు, నల్లా వెంకన్న, తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా మండల సమావేశం

ప్రజాశక్తి- ఐ.పోలవరం

మాట్లాడుతున్న ఎం పి పి

ప్రతి మూడునెలలకోసారి నిర్వహించే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా సాగింది. బుధవారం మండల పరిషత్ సమావేశపు హాలులో ఎంపిడిఒ డిఎల్ఎస్ శర్మ పర్యవేక్షణలో ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి పలువురు ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు డుమ్మా కొట్టారు. దీంతో ప్రజా సమస్యలను చర్చించేందుకు ఎవరు లేరు సమావేశంలో ఏర్పాటు చేసిన కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. మండలంలో 19మంది ఎంపిటిసి సభ్యులు ఉండగా ఆరుగురు మాత్రమే హాజరయ్యారు. 14 మంది సర్పంచ్‌లకు ఎదుర్లంక సర్పంచ్ ముదునూరి పద్మ ఒక్కరే హాజరయ్యారు. వీరిలో జి.మూలపొలం, గోగుల్లంక మహిళా సర్పంచుల భర్తలు హాజరు కావడం విశేషం. వివిధ శాఖ అధికారులు హాజరయ్యారు ఎంపిపి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా నిర్వహించి మమ అని పించారు. ఈ సమావేశానికి వైస్ ఎంపిపి పిన్నమరాజు సత్యనారాయణ రాజు, వనచర్ల వెంకటేశ్వరరావు, మట్టపర్తి శివరాంబాబు, డి.వెంకట్రామయ్య, ముదునూరి కృష్ణార్జునరాజు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అంబాజీపేట మండల అధ్యక్షునిగా ఫణి

ప్రజాశక్తి - అంబాజీపేట

గూడాల ఫణి

ఒకప్పుడు అంబాజీపేట మండల టిడిపి అధ్యక్షులు గణపతి బాబులుకి రాజకీయ వారసుడు గూడాల ఫణి వీర వెంకట భ్రమరేశ్వర్లు పార్టీ సమావేశ ఎన్నికలలో అధ్యక్షునిగా గెలిచారు. టిడిపిలో 1999లో చేరి నాటి నుంచి 26 సంవత్సరాలుగా సేవలందించారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా 2015 నుంచి బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు గణపతి బాబులు బాటలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్రస్థాయి, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలు గ్రామ శాఖ కమిటీలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

దాస సాహిత్యంపై శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - ఆలమూరు

తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణా తరగతులు బుధవారం జొన్నాడ శ్రీవైట్ల చిన్న వెంకన్న కళ్యాణ మండపంలో ప్రారంభించి, గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వారంతా యోగాసనాలు వేశారు. దాస సాహిత్య ప్రాజెక్ట్ అధికారి పగడాల ఆనంద తీర్థ చార్యులు గురు, శుక్ర వారాల్లో ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో పురందర ప్రసస్త అవార్డు గ్రహీత ముకుందస్వామి, మాజీ ఉపసర్పంచ్ తాడి శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసి మాజీ ఉపాధ్యక్షుడు గొడవర్తి బాబీ, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలపై మైనింగ్ అధికారుల దాడి

ప్రజాశక్తి - పి.గన్నవరం

బెల్లంపూడిలో దాడులు నిర్వహించిన మైనింగ్ అధికారులు

బెల్లంపూడి లంకలో ఇసుక మట్టి అక్రమ తవ్వకాలపై భూగర్భ గనుల శాఖ ఇన్‌స్పెక్టర్ టి. సుజాత, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా చేపట్టిన తనిఖీల్లో బుధవారం నాలుగు టిప్పర్ లు, రెండు జెసిబిలను గుర్తించి సీజ్ చేశారు. మట్టి అక్రమ తవ్వకాలపై తహశీల్దార్ జిల్లా మైనింగ్, పోలీస్ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం లేదని సర్పంచ్ బండి మహాలక్ష్మికలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ స్పందించి తహశీల్దార్, పోలీస్, మైనింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో మెరుపు దాడులు నిర్వహించారు. నాలుగు టిప్పర్లు, రెండు జెసిబిలు సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలకు పాల్పడిన వారిపై తవ్విన మట్టిని సర్వే చేసి భారీగా జరిమానా విధిస్తామని చట్టారీత్యా చర్యలు తీసుకుంటామని గనుల శాఖ ఇన్‌స్పెక్టర్ సుజాత పేర్కొన్నారు. దీనిపై పూర్తి సమాచారం కలెక్టర్‌కు ందజేశామన్నారు. తహశీల్దార్ పి.శ్రీ పల్లవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


బాధితులకు బియ్యం అందజేస్తున్న ఎంపిటిసి, తహశీల్దార్

అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

విలసవిల్లి పంచాయితీ పెద్దమర్రి వద్ద మంగళవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో సాదు శేషవేణికి చెందిన తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. దీంతో ఈ కుటుంబం కట్టుబట్టలతో మిగిలింది. అగ్ని ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భావిస్తున్నారు.అగ్ని ప్రమాదంలో సుమారు రూ.2 లక్షలు ఆస్తి నష్టం సంభవించినట్లు అంచనా. బుధవారం అగ్ని బాధిత కుటుంబాన్ని ఎంపిటిసి సభ్యురాలు సలాది సురేఖారాణి, తహశీల్దార్ విఎస్.దివాకర్ పరామర్శించి తక్షణ సాయం కింద 20 కేజీలు బియ్యం అందించారు.

కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై పుస్తకం ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమలాపురం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై వైసిపి రూపొందించిన పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అమలాపురం లోని భట్నవిల్లి రాష్ట్ర మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ నివాసం లో వైసిపి అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు సంసాని బుల్లి నానీ. బద్రి బాబ్జి, జడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి, మున్సిపల్ కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్ర, కొల్లాటి దుర్గాబాయి, కట్టోజు సన్నయ్య దాసు, చిత్రపు రామకృష్ణ, నాయకులు ఒంటెద్దు వెంకన్న నాయుడు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KOTHAPALLI LAKSHMI KANTHAM,** W/o. Kothapalli Abbulu, D.No. 5-235, Subbarao peta, Katheru, E.G.Distrct, A.P., Pin: 533105, I have changed my name from **KOTTAPALLI LAKSHMI KANTAM** (Old Name) to **KOTHAPALLI LAKSHMI KANTHAM** (New Name). Hence forth Iam being called **KOTHAPALLI LAKSHMI KANTHAM,** W/o. Kothapalli Abbulu, for all purpose.

CHANGE OF NAME

I, **KOTHAPALLI ABBULU,** S/o. Kothapalli Tatayya, D.No. 5-235, Subbarao peta, Katheru, E.G.Distrct, A.P., Pin: 533105, I have changed my name from **KOTTAPALLI ABBULE** (Old Name) to **KOTHAPALLI ABBULU** (New Name). Hence forth Iam being called **KOTHAPALLI ABBULU,** S/o. Kothapalli Tatayya, for all purpose.

CHANGE OF NAME

I, **KOTHAPALLI PRUDHVI KISHORE,** S/o. kothapalli Abbulu, D.No. 5-235, Subbarao peta, Katheru, E.G.Distrct, A.P., Pin: 533105, I have changed my name from **KOTTAPALLI PRUDHVI KISHORE** (Old Name) to **KOTHAPALLI PRUDHVI KISHORE** (New Name). Hence forth Iam being called **KOTHAPALLI PRUDHVI KISHORE,** S/o. Kothapalli Abbulu, for all purpose.

PUBLIC NOTICE

(Correction of Name and Parental Detials in ICSE Records - 2025)

Issued on behalf of **Ms. Aenon Carmel Palli,** daughter of **Sri Bartha Lomeo Palli and Smt. Persis Palli,** a student of **St.Joseph's Convent School, Kakinada (Centre No: 1255186, UID: 8600590)** who appeared for the **ICSE Class X Examination - 2025,** conducted by the **CISCE, New Delhi.**

It is observed that the **Pass Certificate cum Statement of Marks (No.TY40009472)** Contains the following inaccuracies:

1. Candidate's Name: Palli Aenon Carmel - "AENON CARMEL PALLI"
2. Mother's Name: Palli Persis "PERSIS PALLI"
3. Father's Name: Palli Bartha Lomeo "BARTHA LOMEO PALLI"

Said corrections are substantiated by the **Brith Certificate** issued by the Kakinada Municipal Corporation (ID: 53301-B-334314).

Accordingly, this notice serves as a formal request to the **Council** and the **School Authorities** to effect the necessary rectifications in the official records and all consequential documentation.

Ms. AENON CARMEL PALLI and her parents unconditionally indemnify and discharge CISCE and the School, including their officials and agents, from any claims or liabilities arising there from.

Any objections, if any, must be submitted **in writing to the undersigned within seven (7) days** from the date of this publication. Failing which, the proposed corrections shall stand affirmed and acted upon.

KARRA VENU, ADVOCATE
Kakinada. Dt:17-6-2025 #6-3-30, Dantuvari Street, Kakinada. Cell: 9849548272

ప్రకటన

మా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, రామేశ్వరం గ్రామం కాపురస్తులు అయిన **అడబాల సూరిబాబు గారి భార్య శ్రీమతి అడబాల చంద్రావతి గారు** మాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

మా క్లయింటు అయిన అడబాల సూరిబాబు గారి భార్య శ్రీమతి అడబాల చంద్రావతి గారి ఆస్తి i.e.49.57 Sq.yards మరియు అందుల డోర్.నెం. 2-178 గల ఇల్లు మొదట వారి తండ్రి గారు అయిన నక్కా పేరయ్య గారిది అయి ఉన్నది. నక్కా పేరయ్య గారు ఏ విదమైన లిఖితపూర్వకంగా పైన ఉదహరించిన ఇంటి గురించి కాగితాలు రాయకుండా కాలం చేసినారు. వారి తదనంతరం, వారికి భార్య నాకు తల్లి గారు అయిన నక్కా సత్యవతి మరియు వారి కుమార్తెలు మా క్లయింటు అయిన శ్రీమతి అడబాల చంద్రావతి గార్లు వగైరాలు ఉమ్మడిగా వారసత్వపురీత్యా అనుభవిస్తూ ఉన్నారు.

పైన ఉదహరించిన ఇంటిని మా క్లయింటు తల్లి గారు అయిన నక్కా సత్యవతి గారు మరియు మా క్లయింటు తోబుట్టువులు మా క్లయింటు కు రిజిస్టర్ సెటిల్మెంట్ దస్తావేజు రీత్యా ది.18-09-2021 **దస్తావేజు నెం.9165/2021** గా రిజిస్టర్ చేసి ఇచ్చినారు.

మా క్లయింటు ఆమె ఇంటిని కాకినాడ వాస్తవ్యులు అయిన పిల్లి నాగ మల్లేశ్వర రావు గారి కుమారుడు పిల్లి భీమరాజు గారికి విక్రయించుటకు అంగీకారం కుదుర్చుకోవడం జరిగింది.

కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్లయింటు విక్రయించే విషయంలో కానీ, నక్కా పేరయ్య గారి లీగల్ హెయిర్స్ విషయంలో కానీ ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల ఈ దినము నుండి 7 దినములలోగా పైన ఉదహరించిన మా క్లయింటు అడ్రస్‌కు లేక మాకు కానీ తెలియపరచవలెను. తదుపరి ఎవరైననూ, ఎట్టి అభ్యంతరములైననూ తెలిపిన యెడల అవి మా క్లయింటును బైండు చేయవు. అట్టివి చెల్లనేరవు.

వక్కలంక సత్యనారాయణమూర్తి
P(V). వాణిశ్రీ, M(T).రాజశ్రీ, T.S. రత్నాకర్, అడ్వకేట్స్,
డో.నెం.7-9-29/a, సాంబమూర్తి వీధి,
రామారావుపేట, కాకినాడ.సెల్: 98490 12112

దస్తావేజులు పోయినవి

పిఠాపురం మండలం, గోకివాడ గ్రామమునకు చెందిన వాసిరెడ్డి వీరభాస్కరమణి భర్త: వీరభద్రరావు గారికి పిఠాపురం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్ట్రేషన్ అయిన దస్తావేజు నెం.2181/2005 చెందియున్నది. సదరు దస్తావేజులను ది.10-06-2025వ తేదీన పిఠాపురంలో మా ఇంటి నుండి బ్యాంకు దగ్గరకు వెళుతుండగా మార్గమధ్యంలో అనగా కూరగాయల మార్కెట్ సమీపంలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు అందజేయగలరు.

వాసిరెడ్డి వీరభాస్కరమణి
భర్త: వీరభద్రరావు, పల్లపువీధి రామాలయం, గోకివాడ
పిఠాపురం మండలం, సెల్:9391178375

కోర్టు నోటీసు
గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి
(అదనపు సివిల్ జడ్జి
జూనియర్ డివిజన్) రామచంద్రపురం
ఓ.ఎస్. నెం.224/2022

Between: గెడ్డం శ్రీనివాసరావు -వాది
1. జుత్తిగ వీరబ్రహ్మం
2. జుత్తిగ శ్రీను -ప్రతివాదులు

1వ ప్రతివాది చిరునామా:
జుత్తిగ వీరబ్రహ్మం, తండ్రి: ఏడుకొండలు, హిందూ, వయస్సు:48, వృత్తి: వ్యాపారం, ఇంటి నెంబర్ 5-158, కొత్త ఇళ్ళు వద్ద, దంగేరు, కె.గంగవరం మండలం, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

Defandant-1 (మొదటి ప్రతివాది) పై నెంబర్ గల దావా ఓ.ఎస్. 224/2022 లో మీరు మొదటి ప్రతివాదిగా ఉన్నారు. మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకోని కారణంగా గౌరవ కోర్టు వారు ఈ నోటీసును పేపర్ పబ్లికేషన్ వేయమని ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. తదుపరి వాయిదా ది. 24-6-2025 గా ఉంది. కావున పై తేదీన మీరు గానీ, మీరు నియమించిన న్యాయవాది గానీ కోర్టుకు హాజరు కావాల్సిందిగా గౌరవ కోర్టు వారు ఆదేశించారు. కావున మీరు **ది. 24-6-2025న** రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, రామచంద్రపురం వారి సమక్షంలో హాజరు కావాల్సిందిగా కోరడమైనది. లేనిపక్షంలో దావా మీ పరోక్షంగా తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)
టి.వి.గోవిందరావు,
టి.ఆర్.లక్ష్మి,
జె.ఎస్.ఎస్.చక్రవర్తి, అడ్వకేట్స్,
ఎస్.వి.బి.లా ఛాంబర్, సత్యశ్రీ రోడ్,
17-6-2025, మండపేట-533308
రామచంద్రపురం ఫోన్ :- 7416601159